**వృత్తరేఖాచిత్రం** (Pie diagram)

మనం దత్తాంశమును వృత్తకార పటాలలో ఏవిధంగా ప్రాతినిధ్యపరిచారో దిగువ పటంలో పరిశీలిద్దాం. (అంటే 1951-2011 సంవత్సర కాలంలో భారతదేశ అక్షరాస్యతా శాతం తెలిపే చిత్రం)




ఇక్కడ ఒక వృత్తాన్ని (మొత్తం) వివిధ రకాల సెక్టర్లు (భాగాలు)గా విభజించి మొత్తానికి, భాగాలకు సంబంధాన్ని ఏర్పరిచినారు. ప్రతి సెక్టరు యొక్క పరిమాణం, ప్రతి అంశానికి అనుపాతంలో (అంటే సంవత్సరాలు) ఉండునట్లు ప్రాతినిధ్య పరచబడింది. ఈ సెక్టర్లు అన్నియూ కలిపి ఒక "Pie" (ఆంగ్లపదం) ఆకారంలో ఉన్నందున దీనిని వృత్తరేఖాచిత్రం (Pie Chart or Pie diagram) అని పిలుస్తారు.

"Pie" అనేది ఒక అమెరికా దేశపు ఆహార పదార్థం. ఇది వృత్తాకారంగా ఉండి మధ్య నుండి కొన్ని ముక్కలుగా చేయబడుతుంది. ఉదా: Pizza మరియు దాని భాగాలు.